భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళిక

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు
- నేడు, రేపు ప్రకాశంలో విస్తృత సమావేశాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా ఒంగోలులో ఈ నెల 29, 30 తేదీల్లో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాల్లో భవిష్యత్ ఉద్యమాలకు ప్రణాళిక రూపొందిస్తామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఒంగోలులోని కాపు కల్యాణ మండపంలో జరిగే ఈ సభలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 200 మందికిపైగా ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.విజయరాఘవన్, బి.వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. సమావేశాల్లో భూమి, ఉపాధి, కనీస వేతనాలు, సామాజిక న్యాయం, మహిళా సమానత్వం లాంటి అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో 24 ఏళ్ల తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కళాశాలలోనే చికిత్స పొందుతున్న విద్యార్థినులు

ట్రిపుల్ ఐటిలో తనిఖీలు చేస్తున్న డిఎంహెచ్‌ఒ

నూజివీడు ట్రిపుల్ ఐటిలో జ్వరాల విజృంభణ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్, అమరావతి బ్యూరో

ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటి ఆవరణంలో జ్వరాలు విజృంభించాయి. జ్వరంతోపాటు వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పితో బాధపడుతూ కళాశాల ఆవరణలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం ఒక్కరోజే 149 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారు. గడిచిన నాలుగు రోజులుగా సుమారు 800 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో ట్రిపుల్ ఐటి పరిపాలనా అధికారి స్పందించి పరిస్థితి అదుపులోనే ఉందని, దీనిపై ఒక కమిటీ వేశామని ప్రకటించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాల మేరకు డిఎంహెచ్‌ఒ శర్మిష్ఠ ట్రిపుల్ ఐటిని పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులు, వైద్య సిబ్బంది, కళాశాల సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. మెస్‌లోని వంట గదులు, వంట పాత్రలు, భోజన పదార్థాలతోపాటు భోజనాలు వడ్డించే ప్లేట్లు, తాగునీటిని పరిశీలించారు. తాగునీరు, ఆహార పదార్థాల శాంపిల్స్‌ను సేకరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ తాగునీరు, కలుషిత ఆహారంతోనే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. డెంగీ, మలేరియా, విషయంలో అప్రమత్తంగానే ఉన్నామన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని, పూర్తిస్థాయి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

విద్యార్థులకు మెరుగైన చికిత్స : మంత్రులు లోకేష్, పార్థసారథి

నూజివీడు ట్రిపుల్ ఐటిలో అనారోగ్యానికి గురైన విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి వేర్వేరుగా ఆదేశాలు జారీ చేశారు. మూడు రోజులుగా విద్యార్థులు పెద్దయెత్తున అనారోగ్యానికి గురయ్యారన్న వార్త తనను ఆందోళనకు గురిచేసిందని లోకేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి సమగ్ర విచారణ నివేదిక అందించాలని పార్థసారథి మరో ప్రకటనలో ఆదేశించారు. కళాశాల అధికారులతో మాట్లాడి అనారోగ్యానికి గల కారణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలని, అనారోగ్యానికి గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు.

ఇచ్ఛాపురంలో స్వల్ప భూప్రకంపనలు

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో స్వల్ప భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. బుధవారం వేకువజామున 3.42 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపిస్తూ పెద్ద శబ్దాలు రావడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. భయాందోళనలకు గురైన కొందరు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించిన తర్వాత పరిస్థితి యథాస్థితికి రావడంతో ఊపిరిపీల్చుకున్నారు. రెండేళ్ల కిందట ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో పలుమార్లు స్వల్ప భూప్రకంపనలు వచ్చాయి.

ఫారం నెం 14
(రూల్ 20 పరిశీలించండి)
అమరావతి వద్ద ది నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారి సమక్షంలో
స్పిన్ కాట్ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
(కంపెనీల చట్టం, 1956 పరిధిలోని ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీ)
కంపెనీ పిటీషన్ నం.163/ 272/ 2019
సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ద్వారా యూనియన్ ఆఫ్ ఇండియా .... పిటీషనర్
వైండింగ్ అప్ ఆర్డర్ ప్రకటన
తేది 21 ఆగస్టు, 2024 నాటి (ఆర్డర్ స్వీకరణ తేది 23 ఆగస్టు, 2024) పై విషయంలో గౌరవ ట్రిబ్యునల్, అమరావతి చేత ఇచ్చిన ఆదేశం ద్వారా, కంపెనీల చట్టం, 2013 యొక్క నియమాల క్రింద పై పేరుగల కంపెనీ వౌండ్ అప్‌కు ఈ ఆదేశం ఇవ్వబడినది.
పిటీషనర్ తరపున ప్రతినిధి
బొండలపాటి శ్రీనివాస రావు
ప్రొవిజనల్ లిక్విడేటర్
ఐబిబిఐ రీజియన్ నం.: ఐబిబిఐ/ఐపిఎ-001/ఐపి-పి-01643/2019-2020/12743
చిరునామా: ఇ.నం.10-2-289/50, ఫ్లాట్ నం.301, చక్కిలం, ఎస్ఎన్ఆర్ ఎస్టేట్స్, శాంతినగర్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్, తెలంగాణ-500028.
మొబైల్: 9989194249
ఇ-మెయిల్: spincot1@gmail.com
తేది: 28.08.2024

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన
ఎం. హరనాథ బాబు, బ్యాంక్రప్ట్ విషయంలో
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఎం. హరనాథ బాబు మధ్య విషయంలో ఐబిసి, 2016 యొక్క సెక్షన్ 123 క్రింద సిపి(ఐబి) నం.227/123/హెచ్‌డిబి/2023లో గౌరవ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్-1 చేత జారీచేసిన ఆదేశం)
ఇందుమూలంగా యావద్మందికి ప్రకటన ఇవ్వడమేమనగా, శ్రీ ఎం. హరనాథ బాబు (బ్యాంక్రప్ట్) యొక్క ఆస్తులును ఇ-ప్లాట్‌ఫారం https://bankeauctions.com ద్వారా ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (కార్పొరేట్ డెటర్స్ వ్యక్తిగత హామీదారుల కొరకు బ్యాంక్రప్టసీ (ప్రక్రియ) రెగ్యులేషన్స్, 2019 యొక్క రెగ్యులేషన్ 27 క్రింద షెడ్యూలు-2 యొక్క పార్ట్ ఎ యొక్క నియమాలలో విక్రయించు ప్రతిపాదన.
బిడ్డింగ్‌ను ఆన్‌లైన్ ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా. https://bankeauctions.com.వద్ద చేపట్టబడుతుంది.

క్ర.సం.	వివరాలు	వివరాలు
1	బిడ్ పత్రాలు దాఖలుచేయుట కొరకు చివరి తేది	12-09-2024 up to 5.00 p.m.
2	అర్హతగల బిడ్డర్ల డిక్లరేషన్	13-09-2024
3	సైటు పరిశీలన/ సైటు దర్శనం తేది	14-09-2024 to 20-09-2024 between 10.00 a.m. to 5.00 p.m.
4	ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	21-09-2024 before 5.00 p.m.
5	ఇ-వేలం తేది	23-09-2024
6	బ్యాంక్రప్టసీ ట్రస్టీ చిరునామా& ఇమెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఇడెన్, క్రీమ్ స్టోన్ ప్రక్కన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, Email: irppgchadalavada@gmail.com Mob No: 9848271555

ఇ-వేలం క్రింద ఆస్తుల వివరాలు:

ఆస్తుల వివరణ	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల విలువ(రూ)	వేలం తేదీ& సమయం
ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర. వద్ద ఎలక్షన్ డివిజన్ నం.46, అల్లూరి సీతారమ రాజు వీధి వద్ద విస్తీర్ణం 216.80చ.గ.లుగల సర్వే నం.164 & 164/1, డోర్ నం. 5-356, అసెస్మెంట్ నం.2330తో ప్రస్తుత ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్& మొదటి అంతస్తు నివాసిత భవనము.	82,57,500	8,25,750	1,00,000	23.09.2024 ఉ॥ 11.00గం.ల నుండి మ॥ 12.00గం.లు (ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

గమనికలు: 1. ఏదేని హామీ ఆఫర్‌చేయకుండా అమ్మకం నిర్వహించబడుతుంది.
2. అమ్మకం అనునది "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే" మరియు రీకోర్స్ లేకుండా నిర్వహించబడుతుంది.
3. **మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ విషయంలో** పై ఆస్తుల ఒరిజినల్ పత్రాలు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కస్టడీలో ఉన్నవి.
4. బ్యాంక్రప్ట్ యొక్క ఆస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు వివరాలు, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్‌ఫారం, ప్రకటన మరియు అండర్‌టేకింగ్, ఆన్‌లైన్ వేలం యొక్క సాధారణ షరతులు 'ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం'లో అందుబాటులో ఉంటాయి. https://www.bankeauctions.com .వద్ద (మెసర్స్) సి1 ఇండియా (ప్రైవేట్ లిమిటెడ్) వద్ద అందుబాటులోని ఏవైతే 'ఇ-వేలం ప్రక్రియ సమాచార పత్రం'తోపాటు అమ్మకపు ప్రకటను చదువగలరు లేదా సంప్రదించవలసి: శ్రీ ధరణి కృష్ణ 9948182222, మెయిల్: telangana@c1india.com. ఇమెయిల్: irppgchadalavada@gmail.com..చేయండి.
5. ఆసక్తిగల బిడ్డరుదారులు సిఫారుసుచేసినట్లు 'ఇ వేలం ప్రక్రియ సమాచార పత్రం'తోపాటు సంబంధిత నియమాలు& షరతులకు సరాసరిగా మరియు తప్పనిగా చదివిన తరువాతనే పాల్గొనగలరు.
6. అమ్మకంకు సంబంధించి బ్యాంక్రప్టసీ (ట్రస్టీ లేదా బ్యాంక్రప్ట్ యొక్క భాగం పై ఏదేని రకమైన బిడ్డింగ్ ఆబ్లిగేషన్స్ చేయకుండా ఆసక్తిగల బిడ్డరుదారులను కోరబడుచున్నది. ఇ-వేలంను ఏ కారణంచూపకుండానే ఏదేని లేదా అన్ని ఆఫర్లను తిరస్కరించు లేదా ఆహ్వానించు లేదా నిలిపివేయు/వాయిదావేయు/రద్దుచేయు లేదా ఏదేని స్థితిలో వేలం ప్రక్రియ నుండి ఉపసహరించు అధికారాలు కలిగియుంటారు.
7. అమ్మకం అనునది ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 యొక్క నియమాలు మరియు దాని క్రింద రూపొందించిన రెగ్యులేషన్స్ ప్రాతిపదిక ఉంటుంది.
8. ఏవేని సందేహాల విషయంలో, దయచేసి క్రింది సంతకందారున్ని సంప్రదించగలరు.

మలిగి మధుసూధరన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 29.08.2024
ప్రదేశం: హైదరాబాద్
Regd No: IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024

చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు

- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులపై చర్యలు తప్పవనివిద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి లోకేష్ అన్నారు. ఆరోగ్యశ్రీని కేంద్ర చేపడుతున్న వైద్య కార్యక్రమాలతో అనుసంధానం చేసి మరింత బలోపేతం చేస్తామని అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఉత్తర వీధి ముఖద్వారాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ... గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా వైసిపి నేతలు వ్యవహరిస్తున్నారని, వారంతా రెడ్‌బుక్‌లో ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అందరికీ మాట్లాడే స్వేచ్ఛ లభించిందని, మీడియాకు, ప్రజాప్రతినిధులకు, పులివెందుల ఎమ్మెల్యేకు కూడా స్వేచ్ఛ వచ్చిందని తెలిపారు. ఇసుక విధానాన్ని ఇంకా మెరుగు పర్చాలని, ఈ అంశంపై ముఖ్యమంత్రి సమీక్షించారన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని చెప్పారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు గతంలో ఆరుగురు, ఏడుగురి వద్దకు వెళ్లి అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని, ప్రస్తుతం సింగిల్ విండో విధానాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు. మంగళగిరిలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్ల విస్తరణపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని తదుపరి చర్యలు చేపడతామని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విజిబుల్, ఇన్ విజిబుల్ పోలీసింగ్ వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. ఎయిమ్స్ అభివృద్ధి, రోజువారీ అవసరాలకు నీటి సరఫరా చేస్తామన్నారు. మంగళగిరిలో దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చామని, దానికి కట్టుబడి ఉన్నామన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
(1) ప్రకటన నెం. eT-North-WAT-28-2024 తేదీ. 21.08.2024
పని పేరు: వాల్తేరు డివిజన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు, రాయగడ వారి పరిధిలో రాయపూర్-విజయనగరం లైను నందు సింగపూర్ రోడ్-రాయగడ మధ్యన కి.మీ. 338/7-9 వద్ద RV-249 మరియు లడ్డా-జిమిడిపేట సెక్షన్ మధ్య కి.మీ. 354/29-31 వద్ద RV-258 లెవెల్ క్రాసింగ్ బదులు పరిమిత ఎత్తు సబ్‌వే నిర్మించుట.
పని విలువ సుమారు: ₹ 7,12,18,848.41, బయాన: ₹ 5,06,100/-.
(2) ప్రకటన నెం. eT-North-WAT-29-2024 తేదీ. 21.08.2024
పని పేరు: వాల్తేరు డివిజన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు, రాయగడ వారి పరిధిలో రాయపూర్-విజయనగరం లైను సెక్షన్ నందు సీతానగరం-బొబ్బిలి సెక్షన్ మధ్యన కి.మీ. 403/33-35 వద్ద RV-295 మరియు కి.మీ. 405/7-9 వద్ద RV-297 లెవెల్ క్రాసింగ్ బదులు పరిమిత ఎత్తు సబ్‌వే నిర్మించుట.
పని విలువ సుమారు: ₹ 7,86,28,065.09, బయాన: ₹ 5,43,200/-.
(3) ప్రకటన నెం. eT-North-WAT-30-2024 తేదీ. 21.08.2024
పని పేరు: వాల్తేరు డివిజన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు, రాయగడ వారి పరిధిలో రాయపూర్-విజయనగరం లైను నందు కూనేరు-గుమడ మధ్యన కి.మీ. 370/7-8 వద్ద RV-268 మరియు సీతానగరం-బొబ్బిలి సెక్షన్ మధ్య కి.మీ. 409/5-7 వద్ద RV-301 లెవెల్ క్రాసింగ్ బదులు పరిమిత ఎత్తు సబ్‌వే నిర్మించుట.
పని విలువ సుమారు: ₹ 7,65,49,485.91, బయాన: ₹ 5,32,800/-.
పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు (అన్ని టెండర్లకు).
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 12.09.2024న 1500 గంటలకు (అన్ని టెండర్లకు).
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానిదిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయబడుతుంది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు
PR-469/P/24-25

ఈస్ట్ కోస్ట్ రైల్వే
(1) ప్రకటన నెం. eT-East-WAT-30-2024, తేదీ. 21.08.2024
పని పేరు: వాల్తేరు డివిజన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు, విజయనగరం వారి పరిధిలో చీపురుపల్లి (CPP) స్టేషన్ వద్ద గూడ్స్ షెడ్ సదుపాయములు మెరుగుపరచుట అనగా గూడ్స్ ఆఫీసు, FOIS గది, మర్చంట్ & లేబర్ గది నిర్మాణం, గూడ్స్ ప్లాట్ ఫారం ఉపరితలంతోపాటు అప్రోచ్ రోడ్డు వేడల్పు చేయుట వంటి పనులు.
పని విలువ సుమారు: ₹ 6,16,44,240.96, బయాన: ₹ 4,58,200/-.
(2) ప్రకటన నెం. eT-East-WAT-31-2024, తేదీ. 21.08.2024
పని పేరు: వాల్తేరు డివిజన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు, శ్రీకాకుళం రోడ్డు వారి పరిధిలో శ్రీకాకుళం (CHE) స్టేషన్ వద్ద గూడ్స్ షెడ్ సదుపాయములు మెరుగుపరచుట అనగా కవర్డ్ షెడ్ సైజు 500Mx 10M మరియు మర్చంట్ & లేబర్ గది నిర్మాణం వంటి పనులు.
పని విలువ సుమారు: ₹ 11,09,98,427.46, బయాన: ₹ 7,05,000/-.
పని పూర్తి చేయు కాలం: 12 నెలలు (రెండు టెండర్లు కొరకు).
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 12.09.2024న 1500 గంటలకు (రెండు టెండర్లకు).
ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానిదిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయబడుతుంది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు
PR-468/P/24-25

ఎస్‌బిఐ ఛైర్మన్‌గా శ్రీనివాసులు శెట్టికి బాధ్యతలు

- తెలుగు వ్యక్తికి దిగ్గజ బ్యాంక్ పగ్గాలు

న్యూఢిల్లీ : దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఛైర్మన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని ఆ బ్యాంక్ మంగళవారం రెగ్యూలేటరీ సంస్థలకు తెలిపింది. ఇప్పటి వరకు ఛైర్మన్‌గా ఉన్న దినేష్ ఖారా పదవీ విరమణ పొందారు. ఖరా 2020 అక్టోబర్‌లో నియమితులు కాగా.. ఆయన పదవీకాలం 2024 ఆగస్టు 28తో ముగిసింది. కాగా.. 59 ఏళ్ల శెట్టి ఇంతక్రితం అత్యంత సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయన పలు కేంద్ర ప్రభుత్వ కమిటీల్లో పని చేశారు. ఇప్పటి వరకు బ్యాంక్ రిటైల్ అండ్ డిజిటల్ బ్యాంకింగ్ పోర్టుపోలియో బాధ్యతలను చూశారు. దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థగా ఉన్న ఎస్‌బిఐ చీఫ్ బాధ్యతలు తొలిసారి ఓ తెలుగు వ్యక్తికి దక్కడం విశేషం. ప్రభుత్వ రంగ సంస్థల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ల నియామాక సంస్థ అయినా ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్స్‌ట్యూషన్ బ్యూరో (ఎఫ్ఎస్ఐబి) ఎస్‌బిఐ తదుపరి ఛైర్మన్‌గా శ్రీనివాసులు శెట్టిని ఎంపిక చేస్తూ ఇటీవల సిఫార్సు చేయగ.. కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. శ్రీనివాసులు శెట్టి 1988లో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా ఎస్‌బిఐలో తన కెరీర్‌ను ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదుగుతూ.. 2020లో ఎస్‌బిఐ బోర్డులో ఎండిగా చేరారు. ఛైర్మన్ హోదాకు ముందూ ఆయన ఎస్‌బిఐ అంతర్జాతీయ బ్యాంకింగ్, గ్లోబల్ మార్కెట్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి నాయకత్వం వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించిన శ్రీనివాసులు శెట్టి అగ్రికల్చర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన ఆయన 1988లో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా ఎస్‌బిఐలో తన కెరీర్‌ను ప్రారంభించి.. అంచెలంచెలుగా ఎదిగారు. 36 ఏళ్లు పైగా సాగిన కెరీర్‌లో కార్పొరేట్ క్రెడిట్, రిటైల్, డిజిటల్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్‌లలోని బ్యాంకింగ్‌లో విశేష అనుభవం కలిగి ఉన్నారు. న్యూయార్క్‌లోని విభాగానికి వైస్ ప్రెసిడెంట్ వంటి కీలక బాధ్యతలను నిర్వహించారు.

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites tenders on "e" Procurement Platform for 2 Nos of Works with a total ECV of **Rs.30.77 Lakhs** with Last dates as on **12-09-2024 by 3.30 pm.**
For further details logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

ICICI Home Finance
రిజిస్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్‌టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్ఫ్సీసీ టవర్, ఆంధేరి-కుర్లా రోడ్, ఆంధేరి (ఈస్ట్), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచ్ ఆఫీసు: గ్రౌండ్ ఫ్లోర్, 47-9-14, గంటా అర్కేడ్, 3వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆం.ప్ర-530016
(రూల్ 8(6) నియమం చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన
సెక్యూరిటి ఇంటర్స్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్), రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు ప్రొవిజన్‌తో సదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించి స్థిరాస్తిని ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనంలోకి తీసుకోబడినది, అవి దిగువ వివరాల ప్రకారం 'ఎక్కడ ఎలా నాన్నది మరియు అక్కడ అలాగే' ప్రతిపాదికన విక్రయించబడును.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు/ రుణ ఖాతా నెం.	తెలిసిన రుణ భారాలతో సెక్యూర్డు అసెట్స్ యొక్క వివరాలు, ఏవేని ఉన్నచో	బాకీపడిన మొత్తం	రిజర్వు ధర / ధరావత్తు	ఆస్తితనిఖీచేయు తేది & సమయం	వేలం తేది & సమయం	వేలం తేదికి ఒక రోజు ముందు	సర్వీసు స్టేజ్
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(H)	(I)	(J)
1	పెంట పూర్ణ ప్రసాద్ (రుణగ్రహీత), పెంట దేవిక (సహ-రుణగ్రహీతలు) LHVPM00001475541 & LHVPM00001475798	సర్వే నెం.116/4 లోని ఇల్లు, పులగాలిపాలెం గ్రామం, గ్రేటర్ విశాఖపట్నం, పెందుర్తి ఎస్ఆర్‌ఓ, విశాఖపట్నం జిల్లా	Rs. 2064977.06 As on 22nd August,'24	Rs. 20,72,700 / Rs. 2,07,270	23rd Sept,'24 11AM - 3PM	1st Oct,'24 2PM - 3PM	30th Sept,'24	భౌతిక స్వాధీనతా
2	జోగ అక్కారావు (రుణగ్రహీత), జోగ అచ్చియమ్మ (సహ-రుణగ్రహీతలు), LHVPM00001368263	పెందుర్తి మండలం, పెందుర్తి మండల్, సర్వే నెం.14 5 బి డి నెం.3 467 విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530034	Rs. 3137961.08 As on 22nd August,'24	Rs. 32,63,400 / Rs. 3,26,340	23rd Sept,'24 11AM - 3PM	1st Oct,'24 2PM - 3PM	30th Sept,'24	భౌతిక స్వాధీనతా

ఆన్‌లైన్ వేలం అనునది మా వేలం ఏజెన్సీ (శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (యూఆర్ఎల్ లింక్-eauctions.samil.in) ద్వారా నిర్వహించబడును. తాకట్టుదారులు/నోటీసులకు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను 30 సెప్టెంబర్, 2024న సా.5.00